# భారతదేశ ప్రణాళికలు

1. జాతీయ ప్రణాళికా కమిటీని భారత జాతీయ కాంగ్రెస్ ఎప్పుడు ఏర్పాటు చేసింది? **జ:1938**
2. భౌతిక ప్రణాళిక అంటే?

**జ: వివిధ వస్తువుల భౌతిక ఉత్పత్తి లక్ష్యాల ప్రాతిపదికగా రూపొందించిన ప్రణాళిక**

3. దీర్ఘదర్శి ప్రణాళిక?

**జ: భవిష్యత్ కోసం రూపొందించిన ప్రణాళిక**

4. వ్యవసాయం, వినియోగ వస్తు ఉత్పత్తికి ప్రాధాన్యమిచ్చిన ప్రణాళిక?

**జ: ప్రజా ప్రణాళిక**

5. వికేంద్రీకృత ఆర్థిక వ్యవస్థను గురించి వివ రించిన ప్రణాళిక? **జ:గాంధీయన్ ప్రణాళిక**
6. ప్రణాళికా సంఘాన్ని ఏ విధంగా ఏర్పాటు చేశారు?

**జ: కేంద్రమంత్రి మండలి తీర్మానం ద్వారా**

7. జాతీయాభివృద్ధి మండలిని ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ: 1952**
8. బ్రిటిష్ ప్రభుత్వం మన దేశంలో ప్రణాళి క, ఆర్థికాభివృద్ధిశాఖను ఎవరి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసింది? **జ:ఎ.డి. దలాల్**
9. మొదటి పంచవర్ష ప్రణాళికను డిసెంబర్ 8, 1951న పార్లమెంట్‌లో ప్రతిపాదించింది?

**జ: జవహర్‌లాల్ నెహ్రూ**

10. మొదటి ప్రణాళికలో జీడీపీ వృద్ధి?

**జ: 3.6 శాతం**

11. బాక్రా, హీరాకుడ్ డ్యామ్‌ల నిర్మాణం ప్రారంభమైన ప్రణాళిక **జ: 1వ ప్రణాళిక**
12. ఐదు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలను మొదట ఎప్పుడు ఏర్పాటు చేశారు. **జ: 1956**
13. ఈశాన్య రాష్ట్రాల్లో రైల్వే లైన్లను ఎక్కు వగా ఏ ప్రణాళికలో ఏర్పాటు చేశారు?

**జ: రెండో**

14. అటామిక్ ఎనర్జీ కమిషన్ ఎప్పుడు ఏర్పా టు చేశారు? **జ: 1948**
15. అటామిక్ ఎనర్జీ కమిషన్ మొదటి ఛైర్మన్?

**జ: హోమి జె. బాబా**

16. సిమెంట్, ఎరువుల కర్మాగారాలను ఏ ప్రణాళికలో ఎక్కువగా ఏర్పాటు చేశారు?

**జ: మూడో**

17. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులు, రాష్ట్ర సెకండరీ విద్యా బోర్డులను ఏ ప్రణాళికలో ఏర్పాటు చేశారు?

**జ: మూడో**

18. మూడో ప్రణాళికా లక్ష్యం?

**జ: స్వయం సమృద్ధి ఉన్న ఆర్థిక వ్యవస్థను రూపొందించటం**

19. నాల్గో ప్రణాళికా కాలం? **జ:1969–1974**

20. నాల్గో ప్రణాళిక అమలు సమయంలో ప్రధానమంత్రి? **జ: ఇందిరాగాంధీ**

21. 14 వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసిన ప్రణాళికా కాలం? **జ: 4వ ప్రణాళిక**

22. Smiling Buddha Underground Nuclear Testను భారత్ నిర్వహించిన సంవత్సరం? **జ: 1974**

23. నాల్గో ప్రణాళికలో సాధించిన వృద్ధి?

**జ: 3.3 శాతం**

24. ఎలక్ట్రిసిటీ సప్లై చట్టం? **జ: 1975**

25. ఇండియన్ నేషనల్ హైవే సిస్టమ్‌ను మొద టిసారి ఏ ప్రణాళికలో ప్రవేశపెట్టారు?

**జ: 5వ ప్రణాళిక**

26. 5వ ప్రణాళిక లక్ష్యం? **జ:పేదరిక నిర్మూలన**

27. అంత్యోదయ పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం? **జ: 1977**

28. పనికి ఆహార పథకాన్ని ఏ ప్రణాళికలో ప్రవేశపెట్టారు? **జ: 5వ**

29. పనికి ఆహార పథకాన్ని ఏ కార్యక్రమంలో విలీనం చేశారు?

**జ: జాతీయ గ్రామీణ ఉపాధి పథకం**

30. నిరంతర ప్రణాళిక ప్రవేశపెట్టిన సంవ త్సరం? **జ: 1978**

31. నిరంతర ప్రణాళికను రద్దు చేసిన సంవత్సరం? **జ: 1980**

32. ఆరో ప్రణాళికలో ప్రభుత్వ రంగ పెట్టుబడి? **జ: ₹ 97,500 కోట్లు**

33. ఆరో ప్రణాళికలో తలసరి ఆదాయ వృద్ధి?

**జ: 2.7 శాతం**

34. ఆరో ప్రణాళికలో ఏ రంగానికి ప్రాధాన్య మిచ్చారు? **జ: శక్తి**

35. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ప్రారంభించిన ప్రణాళిక? **జ: ఆరో**

36. ఐ.ఆర్.డి.పి. (IRDP) కార్యక్రమాలను జిల్లా స్థాయిలో పర్యవేక్షించేది **జ: DRDA**

37. స్వయం ఉపాధి పథకాలు?

**జ: IRDP, TRYSEM, DWACRA**

38. ఆరో ప్రణాళికలో మొత్తం ప్రభుత్వరంగ పెట్టుబడిలో ఎక్కువ భాగం దేని ద్వారా సమకూరింది?
**జ: స్వదేశీ బడ్జెట్ వనరులు**

39. ఆరో ప్రణాళిక పూర్తయ్యే నాటికి దేశంలో పేదరికం ఎంతవరకు తగ్గినట్లుగా ప్రభు త్వం భావించింది? **జ: 37 శాతం**

40. ఆరో ప్రణాళికలో సాధించిన వృద్ధి?

జ: **5.66 శాతం**

41. 7వ ప్రణాళికలో ఉపాధి వృద్ధి లక్ష్యం?

జ: **4 శాతం**

42. 7వ ప్రణాళికలో ప్రభుత్వ రంగ పెట్టు బడి? **జ:₹ 1,80,000 కోట్లు**

43. 7వ ప్రణాళికలో వృద్ధి లక్ష్యం 5 శాతం కాగా వాస్తవంగా సాధించింది?

జ: **6.01 శాతం**

44. చెల్లింపుల శేషంలో విపరీతమైన లోటు ఏర్పడిన ప్రణాళిక? **జ: ఏడో**

45. ఏడో ప్రణాళికలో ఏ రంగానికి ప్రాధాన్య మిచ్చారు? **జ: శక్తి**

46. జవహర్ రోజ్‌గార్ యోజన?

జ: **గ్రామీణ వేతన ఉపాధి పథకం**

47. జె.ఆర్.వై ప్రారంభించిన సంవత్సరం?

జ: **1989, ఏప్రిల్ 1**

48. ప్రణాళికా విరామం? **జ: 1990–92**

49. రాజకీయ అనిశ్చితి ఏర్పడిన కాలం? **జ: 1989–91**

50. 8వ ప్రణాళికలో వృద్ధి లక్ష్యం 5.6 శాతం కాగా వాస్తవంగా సాధించింది?

జ: **6.78 శాతం**

51. ఉపాధి అవకాశాలను పెంచడం ద్వారా 2000నాటికి పూర్ణోద్యోగిత కల్పించా లనేది ఏ ప్రణాళిక లక్ష్యం? **జ: ఎనిమిదో**

52. ఎనిమిదో ప్రణాళికలో సాధించిన పారిశ్రా మికోత్పత్తి వృద్ధి? **జ: 9.5 శాతం**

53. ఎనిమిదో ప్రణాళికలో ప్రారంభించిన స్వయంఉపాధి పథకం?

జ: **ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన**

54. ప్రపంచ వాణిజ్య సంస్థలో భారత్ ఏప్పు డు సభ్యత్వం పొందింది?

జ: **జనవరి 1, 1995**

55. తొమ్మిదో ప్రణాళికా కాలం?

జ: **1997 ఏప్రిల్ 1–2002 మార్చి 31**

56. తొమ్మిదో ప్రణాళికా వృద్ధి లక్ష్యం?

జ: **6.5 శాతం**

57. సాంఘిక న్యాయంతో కూడిన వృద్ధి ఏ ప్రణాళికా లక్ష్యం?

జ: **తొమ్మిదో ప్రణాళిక**

58. స్వర్ణజయంతి గ్రామస్వరోజ్‌గార్ యోజనలో విలీనమైన పథకాలు?

జ: **గ్రామీణ స్వయం ఉపాధి పథకాలన్నీ**

SAKSHI

59. 'Golden Jubilee of Independence' నేపథ్యంలో దేశంలో అమలు చేసిన ప్రణాళిక? **జ:తొమ్మిదో ప్రణాళిక**

60. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన లక్ష్యం?

**జ: పట్టణ ప్రాంతాల్లో మురికివాడల్లో నివసించే వారికి గృహనిర్మాణం**

61. పదో ప్రణాళిక జి.డి.పి. వృద్ధి లక్ష్యం?ఔ

**జ: 8 శాతం**

62. పదో ప్రణాళిక పూర్తయ్యే నాటికి ఎంత మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?

**జ: 5 కోట్ల మందికి**

SAKSHI